## టెండర్ ప్రకటన

నెం.P1/797(1)2026 /DPTO-BPTL — బాపట్ల జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం

బాపట్ల తేది: 06.04.2026

తేది.20.12.2025 న టెండరులో ఫైనల్ అయిన తర్వాత allotment అయిన stalls పోను బాపట్ల జిల్లా లోని ఈ క్రింది బస్ స్టేషన్ లలో మిగిలిన ఖాళీ స్టాల్స్/షాపులు వివరములు.

| క్రమ సం | బస్ స్టేషన్ | వ్యాపార స్వభావము | ఓపెన్/పక్కా | స్టాల్ నెం. | 9 | చెల్లించవలసిన EMD |
|---|---|---|---|---|---|---|
| 1 | బాపట్ల | ATM | ఓపెన్ | 7 | 6x6 | 35,000/- |
| 2 | బాపట్ల | ఫ్యాన్సీ & కూల్ డ్రింక్స్ | ఓపెన్ | 10 | 6 x 6 | 25,000/- |
| 3 | పిట్టలవాని పాలెం | ఫ్యాన్సీ&ఎలక్ట్రానిక్ వస్తువులు | పక్కా | 1 | 9.3 x 7.9 | 10,000/- |
| 4 | పిట్టలవాని పాలెం | సెల్ ఫోన్ & యాక్సెసరీస్ | పక్కా | 2 | 9.3 x 7.9 | 10,000/- |
| 5 | చీరాల | స్వీట్స్ & బేకరీ | పక్కా | 2 | 8.3 X 18 | 80,000/- |
| 6 | చీరాల | ATM | ఓపెన్ | 7 | 6x8 | 25,000/- |
| 7 | చీరాల | క్యాంటీన్ | పక్కా | 9,10,11&12 | 57'6x 25 | 500,000/- |
| 8 | చీరాల | సోడా & కూల్ డ్రింక్స్ | ఓపెన్ | 21 | 10X8 | 25,000/- |
| 9 | ఇంకొల్లు | సూపర్ మార్కెట్ | ఓపెన్ | 4 | 20x20 | 25,000/- |
| 10 | ఇంకొల్లు | ఫర్నీచర్ షాప్ (క్రొత్తషాపు) | ఓపెన్ | 9 | 20x40 | 40,000/- |
| 11 | ఇంకొల్లు | పూలకొట్టు(క్రొత్తషాపు) | ఓపెన్ | 10 | 8x8 | 15,000/- |
| 12 | ఇంకొల్లు | పాలు&పాలపదార్ధములు(క్రొత్త షాపు) | ఓపెన్ | 11 | 10x24 | 40,000/- |
| 13 | ఇంకొల్లు | స్వీట్ హోమ్ | ఓపెన్ | 13 | 10 X 10 | 50,000/- |
| 14 | ఇంకొల్లు | Water Kiosk(క్రొత్తషాపు) | ఓపెన్ | 15 | 15x30 | 40,000/- |
| 15 | ఇంకొల్లు | స్వీట్స్,బేకరీ & టీ కార్నర్ | ఓపెన్ | 17 | 20x30 | 100,000/- |
| 16 | ఇంకొల్లు | సెల్ ఫోన్ సేల్స్ & సర్వీస్ | ఓపెన్ | 18 | 9X20 | 20,000/- |
| 17 | ఇంకొల్లు | వెజిటబుల్స్ | ఓపెన్ | 20 | 15x30 | 40,000/- |
| 18 | ఇంకొల్లు | కాంటీన్(Non-Veg) | ఓపెన్ | 26 | 15X30 | 40,000/- |
| 19 | రేపల్లె | మిల్క్ పార్లర్ | పక్కా | 2 | 7'6 x 7'8 | 10,000/- |
| 20 | రేపల్లె | స్వీట్స్,బేకరీ&కూల్ డ్రింక్స్ | పక్కా | 4 | 11.9 x 13 | 120,000/- |
| 21 | రేపల్లె | స్వీట్స్&కూల్ డ్రింక్స్ | పక్కా | 6 | 11.9 x 13 | 100,000/- |
| 22 | రేపల్లె | టీ&స్నాక్స్ | పక్కా | 10 | 7'6 x 7'8 | 10,000/- |
| 23 | రేపల్లె | టీ&స్నాక్స్ (SC,ST&PEBC వారికి మాత్రమే) | పక్కా | 11 | 6'8 x 6'11 | 10,000/- |
| 24 | రేపల్లె | సోడా & కూల్ డ్రింక్స్ (SC,ST&PEBC వారికి మాత్రమే) | పక్కా | 12 | 6'8 x 6'11 | 10,000/- |
| 25 | రేపల్లె | గోడౌన్ | పక్కా | 13 | 7.4 x 13.6 | 10,000/- |
| 26 | చెరుకుపల్లి | వెల్డింగ్ & ఐరన్ ఫ్రేమ్స్ వర్క్స్ | ఓపెన్ | 2 | 25X20 | 10,000/- |

2.టెండరు ఫారములు ఈ క్రింది తెలిపిన విధముగా జిల్లాలోని A క్లాస్ బస్సు స్టేషన్లలోని షాపులకు రూ. 1000+180=1180/-, B క్లాస్ బస్సు స్టేషన్లలోని షాపులకు రూ.750+135=885, C క్లాస్ షాపులకు బస్సు స్టేషన్లలోని షాపులకు రూ.250+45=295/-(18% GST తో) నగదు రూపములో చెల్లించవలెను. టెండరు కవరుపై డిపో/బస్సు స్టేషన్ క్రమ సంఖ్య, స్టాల్ నెంబరు,వ్యాపారము, స్థలం పేరును తప్పని సరిగావ్రాయవలెను.

3. టెండరు ఫారములు ఆ యా డిపోలలో పనిదినములలో ఉదయము 10.30 గం. నుండి సాయంత్రము 5.00 గం.లోపు తేదీ. 08 .04.2026 నుండి 20.04.2026 వరకు అమ్మబడును. సీలు వేసిన టెండరు ఫారాలను తేది. 21.04.2026 న 10.30 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల లోపల జిల్లా ప్రజా రవాణా అధికారి, బాపట్ల వారి కార్యాలయము లో ఏర్పాటు చేసిన టెండరు బాక్స్ నందు వేయవలెను. అదే రోజు అనగా తేది.21.04.2026 న మధ్యాహ్నం 03.00 గంటలకు టెండరు దారులు మరియు సెక్యూరిటీ వారి సమక్షములో సీలు వేసిన టెండర్ బాక్స్ ను తెరువబడును.

4. టెండరు పొందిన వారు 5/4 సం.ల కాలంలో చెల్లించు అత్యధిక నెలవారి లైసెన్సు ఫీజు 6 నెలల మొత్తాన్ని సెక్యూరిటీడిపాజిట్ గా చెల్లించవలసి వుండును. క్యాంటీన్లు లైసెన్సు గడువు 7 సంవత్సరముల వరకు మంజూరు చేయబడును. స్టాలు/షాపు/ఏ.సి.డీలక్స్ లాంజ్/ డార్మిటరీ (ఏ.సి./నాన్ ఏ.సి./రెండూ)ఫాస్టుఫుడ్ సెంటర్/ఖాళీ స్థలము/గోడౌన్ లకు లైసెన్సు గడువు 5 సంవత్సరములకు మంజూరు చేయబడును. సైకిల్ స్టాండులకు కాల

Scanned with OKEN Scanner

## టెండర్ ప్రకటన

నెం.P1/797(1)2026 /DPTO-BPTL

బాపట్ల జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం

బాపట్ల తేది: 06.04.2026

తేది.20.12.2025 న టెండరులో ఫైనల్ అయిన తర్వాత allotment అయిన stalls పోను బాపట్ల జిల్లా లోని ఈ క్రింది బస్ స్టేషన్ లలో మిగిలిన ఖాళీ స్టాల్స్/షాపులు వివరములు.

| క్రమ సం | బస్ స్టేషన్ | వ్యాపార స్వభావము | ఒపెన్/పక్కా | స్టాల్ నెం. | 9 | చెల్లించవలసిన EMD |
|---|---|---|---|---|---|---|

5. టెండరు పొందిన వారు 5 సం.ల కాలంలో 4 వ సం. నుండి 10% మరియు 5వ సంవత్సరము నుండి 15 % అదనముగా (ప్రస్తుతము ఉన్న ఫీజ్ కన్నా) ఫీజు చెల్లించవలయును.

6. ATMs లకు టెండరు పొందిన వారు 5 సం. కాలంలో( ఐదవ సం. ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు(31st March ) ప్రతి సం. 15% అదనముగా (ప్రస్తుతము ఉన్న ఫీజ్ కన్నా) ఫీజు చెల్లించవలయును.

7. టెండరు దారులు తప్పని సరిగా మైనారిటీ తీరి వుండవలెను.

8. ఎవరి పేరు మీద టెండరు ఫారము కోనెదరో వారి పేరు మీదనే టెండరు వేయవలెను, మార్పిడి చెల్లదు. అట్లు మార్పుజరిగినచో ఆ టెండరు ఫారము తిరస్కరింబడుతుంది. టెండరు దారుని తరుపున టెండర్లలో పాల్గొనుటకు వచ్చెడివ్యక్తి, ఆ వ్యక్తి తరపున ఆథరైజెషన్ లెటర్ తీసుకొని రావలయును.

9.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారముసర్వీసు GST- 18% చెల్లించి, ఎప్పటికప్పుడు పెరుగు పన్నులను, ఇతర పన్నులను మరియు స్టాంప్ డ్యూటీలను సంబంధిత లైసెన్సు దారులే భరించవలసి వుంటుంది.

10. ఏ కారణము తెలుపకనే ఏ షాపు టెండరు నైన లేదా మొత్తము షాపుల టెండర్లను రద్దు పరచుటకు పూర్తి అధికారము టెండరు కమిటి వారికి కలదు.

11. క్యాంటిన్, ఫాస్టు ఫుడ్ లైసెన్సు దారులు వారు విక్రయించు ఆహార పదార్థముల రేట్లపై విధిగా 25శాతము తగ్గించి ఆర్.టి.సి. సిబ్బంది కి అమ్మవలెను.

12. క్యాంటిన్, ఫాస్టు ఫుడ్ లైసెన్సు మరియు టిఫిన్ సెంటర్స్ దారులు వారు విక్రయించు ఆహార పదార్థముల పై విధిగా Enforcement on possessing FSAAI వారి లైసెన్స్ కలిగి ఉండవలెను.

a). క్యాంటీన్, ఫాస్టుఫుడ్ కొరకు టెండరు వేయువారు, టెండర్లు వేయు సమయములో సదరు క్యాంటీన్ మరియు ఫాస్టుఫుడ్ లలో ఏఏ పదార్థాలు అమ్మదలచినారో అట్టి పదార్థాల పట్టికను, వాటి ధరలను తెలియపరచవలసియుండవలెనని రీజనల్ టెండర్ కమిటి వాటిని ఆమోదించవలసియున్నది.

13. స్టాల్ దారులు, క్యాంటీన్ దారులు తప్పనిసరిగా వారు అమ్ము పదార్థముల యొక్క పేర్లు మరియు వాటి MRP ధరలను తప్పని సరిగా కనిపించే విధముగా ఉంచవలెను. సదరు ప్రైస్ ఇండెక్స్ బోర్డు క్రింద కనిపించేవిధముగా ఈ క్రింద తెలిపిన సమాదారమును తెలుగులో వ్రాయవలెను.

14 . ఈ దుకాణము నందు వస్తువులను MRP ధరలకు మాత్రమే అమ్మవలెను లేని యెడల ప్రయాణికులు దుకాణ దారుని వద్ద నున్న సలహాలు ఫిర్యాదుల పుస్తకము ద్వారా ఫిర్యాదు చేయగలరు". ఫోన్ నెం.____________________

14. అట్లు చేయని యెడల టెండరు దారుని లైసెన్సును ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయబడును. ఇ.యం.డి./సెక్యూరిటి డిపాజిట్ ను కార్పొరేషన్ అకౌంట్స్ కు జమచేయబడును. ఈ విషయం పై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు అనుమతించబడవు.

15. టెండరు ద్వారా షాపును పొందిన లైసెన్సు దారుడు టెండరు 15 రోజులలో గా సెక్యూరిటి డిపాజిట్ కట్టి అగ్రిమెంట్ చేయించు కొనవలయును. లేని యెడల లైసెన్సును మరియు ఈ.యమ్.డి ని రద్దు చేయబడును ఒపెన్ స్పేస్ లకు టెండరు వేయువారు(మ్యాప్ అడిగి తీసుకోనవలయును.)

16. టెండరుదారుడు లైసెన్సు పొంది అలాట్మెంట్ లెటర్ ఇచ్చిన 90 రోజులలోగా వ్యాపారమును ప్రారంభించక పోయినచోఅట్టి లైసెన్సు రద్దు పరచి సెక్యూరిటి డిపాజిట్ మొత్తము కార్పొరేషనుకు జమచేయబడును.

17. టెండరు వేయివారు తను టెండరు వేయబోవు పక్కా/ఒపెన్ స్టాల్ నకు సంబంధించిన ప్రదేశమును ముందుగాతెలుసుకొని, మ్యాపును పరిశీలించుకొనిన తదుపరి మాత్రమే టెండరు నందు పాల్గొనవలెను. దీని విషయంలో బాధ్యత అంతయును టెండరుదారునిదే.

18. టెండరువేయువారు అప్లికేషనుతో పాటు ఆధార్ కార్డు నకలు, GST నంబరు నకలు, బ్యాంక్ అకౌంటు మొదటి పేజీ నకలు మరియు PAN కార్డు నకలు జత చేయవలెను.

19 . షెడ్యూల్ కాస్ట్ , షెడ్యూల్ ట్రైబ్స్ మరియు ప్యూర్, ఎకనామికల్లీ బ్యాక్ వర్డ్ క్లాస్సెస్ (SC/ST/PEBC)వారికి ఇచ్చిన స్టాల్ కు టెండరు వేయువారు వారి యొక్క క్యాస్టు సర్టిఫికెట్ ను జతపరచవలెను.

20.డీలక్స్ లాంజ్ యూసర్ చార్జెస్:- డీలక్స్ లాంజ్ నందు యూజర్ చార్జెస్ వసూలు చేయుటలో స్టాల్ అలాట్ మెంట్ జరిగిన 3 సం||ల తరువాత రీజినల్ టెండర్ కమిటి నిర్వహణలో యూజర్ ఫీ ఫిక్స్ చేయబడును .

21. వాటర్ కియోస్క్ కోసం టెండర్ లో పాల్గొనువారు టెండర్ ఫారముతో పాటు BIS సర్టిఫికేట్ జత చేయవలెను. సప్లయ్ దారుడు అంగీకార పత్రము కూడా జతపరచవలెను.

22. టెండర్ల ప్రక్రియ నిర్వహణ పై పూర్తి అధికారములు సంస్థకే కలవు.

23.లైసెన్సుదారులు తమ దుకాణముల ముందు ఆక్రమణలకు తామే బాధ్యత వహించి వాటిని తొలగించుకొనవలయును. సంస్థకు ఎలాంటి సంబంధము లేదు.

జిల్లా ప్రజా రవాణా అధికారి
బాపట్ల

Scanned with OKEN Scanner